

బాపు కొట్ట్యాసులు

కింగ్ సైజ్ సిగరెట్‌లా
షోగ్గా పొడుగ్గా
ఆప్తమిత్రుల అభిప్రాయ భేదంలా
సన్నగా నాజూగ్గా
ఉండేవాడే విజయసారథుల్లో
సహారథి చక్రపాణి

భాషకీ భావానికీ మధ్య వ్యాకరణైకం
నేరపిన పాణినీయం మేటిది;
కళకీ కాసుకీ ఆ మధ్య
పెళ్ళిచేసి చూపిన చక్రపాణీనీయం
సినిమాకలాటిది_

అక్కా బావా అమ్మా నాన్నా
పాపా నేనూ బాబూ చిన్నా
కలిసికట్టుగా చూసేటట్టు
(కొదుసుమా ఎబ్బెట్టు-ఒట్టు)
సెన్సారప్పక్షంగా తీసే
చాలునన్నదా శాస్త్రం గుట్టు

అంటే చంటి వెధవ
చిప్పకాయని కాదు
ఐతే నాన్నచంటాడితో సమమా
అనకు — సబబా! కాదు!

మొహంలోకి చూశారు.

'ఓరిదిరా గుడిసేటు గున్నమ్మ! ఎలాగైపోయిందో! ఇంతింత బుగ్గలతో గునగునలాడుతూ ఉండేది' అన్నాడు పనివాడు.

'ఔనో! గున్నమ్మ. ఎవ్వడూ కొప్పమీద కొప్పంతెత్తు వువ్వులు ముడిచేది' అన్నాడు రెండో పనివాడు.

'దీన్ని ఎలాగ ఎత్తడం?' అన్నాడు మూడో పనివాడు.

'వాబంనేదు. తాటాకు సాప తెప్పించండి' అన్నాడు మూడో పనివాడు

'ఇవ్వడు చాపెక్కడొస్తుంది? త్వరగా సుళువుచేసి తీసుకుపోండి' అన్నారు వైశ్యులవారు.

'చాపమీద జార్చిఎత్తుకెళ్లాలి. వేకపోతే ఏళ్ళాడిపోతుంది. ఇక్కడ నుంచి కాలవొడ్డుకి ఎళ్ళొద్దా?' అన్నాడు మూడో పనివాడు.

'సాప తెప్పించండి' అన్నాడు రెండో పనివాడు. వాళ్ళు మెట్టుదిగిపోయారు.

'ఖర్మ ఖర్మ! ఒరే సైకిలుమీద గభాల్నవెళ్ళి చాప కొనుక్కురా. తాటాకుల చాప' అని డబ్బులిచ్చి షావులో కుర్రాణ్ణి పంపించారు గుమాస్తాగారు.

'సిక్కి సెల్యమైపోయింది!' అన్నాడు ఓ రిక్షావాడు.

'గొప్పగా బతికిందిలే. కట్టని కోకనేదు. ఎళ్ళని సినిమానేదు' అన్నాడు మరో రిక్షావాడు.

'ఒట్టినే సినిమాకి ఎళ్లేదా! ఎళ్ళిందంటే ఎవణ్నో ఒకర్నో ఏసుకొచ్చేది' అన్నాడు మరో రిక్షావాడు.

'ఈ' అని పెద్ద మూలుగు ముసలమ్మ మూలిగింది. దాని మొలగుడ్డల్లోంచి నీరుడు కారడం మొదలెట్టింది. మొజాయిక్కు మెట్టుమీంచి దిగి మొజాయిక్కు చప్టామీంచి చిన్న ప్రవాహం కట్టి రోడ్డుమీద పడి కుంచెడు మడుగు కట్టింది.

'ఈ' అని గున్నమ్మ పళ్ళు బిగించి పిడికిళ్ళు బిగించి పెద్ద మూలుగుడు మూల్గింది.

'మరణవేదన' అన్నాడొకడు.

'నారాయణ–నారాయణ' అన్నాడింకొడు.

'వెళ్ళి దాని చెవుల్లో అను' అన్నాడు మరో ప్రక్కవాడు.

రోడ్డంతా దుర్గంధం వ్యాపించింది.

'చూడు చూడు' అన్నాడు మునిసిపల్ పనివాడు. అంతా పరీక్షగా చూశారు. గున్నమ్మ కళ్ళు చూస్తూనే ఉన్నాయి.

'కళ్ళు నిలబెట్టేసింది' అన్నాది గున్నమ్మ ఈడు ముసలమ్మ.

'గూడొదిలేసింది' అన్నాడు జనంలో తాత్వికుడు.

'అనుకున్నంతా అయింది' అన్నారు ఆర్యవైశ్యులవారు.

'ఏమిటి సాధనం?' అన్నారు గుమాస్తాగారు.

'ఏముంది? అనాథప్రేత సంస్కారం' అని వెళ్ళేరు ఆర్యవైశ్యుల వారు.

'గూటిలో సిలకేదిరా'

సిన్నన్న

'గూటిల్ల సినబోయెరా'

అని పాడుకుంటూ పోయాడు తాత్వికుడు.

సైకిలుమీద వెళ్ళిన కుర్రవాడు చాప పట్టుకువచ్చాడు.

'మాకలు సెల్లిపోయినాయి. సచ్చింది ఆనాడు వుర్గటాలు సావు సచ్చిందా? సావవేదు' అన్నది గున్నమ్మ ఈడు ముసలమ్మ.

పాతికేళ్ళ క్రితం గున్నమ్మ వురుడు రాక రోజువూట గిలగిల కొట్టుకుని తెలివి తప్పిపోయింది. ఆస్పత్రికి తీసుకెళితే కడువుకోసి తల్లినీ బిడ్డనీ వేర్పాటుచేశారు.

అవ్వడు బతికేసింది. ఇవ్వడు డిపార్టుమెంటల్ స్టోర్సు మొజాయిక్కు మెట్టుమీద మొజాయిక్కు పోర్టికో కింద చచ్చిపోయింది. శవంలా లేనేలేదు. బతికున్నట్టే ఉంది. రెండు కళ్ళు జ్యోతుల్లా వెలుగుతూ రెప్పవాల్చకుండా చూస్తున్నట్టే ఉన్నాయి.

వార్త వెళ్ళింది. గుడిసెలవాళ్ళు ఈనీశారు. మెయిన్‌రోడ్డు వెనక మురికికాలువ పాడుగునా గుడిసెలే. అందులో వో గుడిసె గున్నమ్మది. గుడిసెలనిండా గులగుల్లాడుతూ– నులకమంచం పగుళ్ళలో నల్లుల్లాగ– గుడిసేట్లే వచ్చిపడ్డారు.

వో నడివయస్సుదిగున్నమ్మమీది కెళ్ళి|పడిపోయి శోకాలు మొదలెట్టింది.

'ఎంత పని చేసినావే గున్నమ్మా. ఇంక మా క్కనబడవే గున్నమ్మా? నీ గుడిసె నీకుండగా దిక్కుమాలినచోట సచ్చినావే గున్నమ్మా?' అంటూ రాగం తీసింది. దాని గొంతుకతో కలువుతూ మరి ముగ్గురు ఏడువు మొదలెట్టారు. దాంతో గున్నమ్మ చావు– చావుకళ కట్టింది. అదృష్టవంతురాలు గున్నమ్మ ఒంటరిదైనా ఏడ్చేవాళ్ళు ఉన్నారు. మీదపడి ఏడుస్తున్నారు. అందరికీ తలలో నాలుక లాగుండేది. ఉపకారవు బుద్ధితో ఉండేది.

కారొచ్చింది. డిపార్టుమెంటల్ స్టోర్స్ ప్రొప్రయిటరు శ్రీ జగన్నాథస్వామిగారు వచ్చారు. ఆ గందరగోళంలో దిగారు. పద్దుల గుమాస్తాగారు ఎదుటకెళ్ళారు.

'బాబూ కొంప మునిగింది. గుడిసేటు గున్నమ్మట. మన షావు మెట్టు మీద చచ్చింది!' అని చెప్పారు. శ్రీ జగన్నాథస్వామి గారు దిగిచూశారు. ఆయన మాత్రం ఏమి చేయగలరు?

'గున్నమ్మట ఎవత్తో గున్నమ్మ! మన నెత్తిని చుట్టుకుంది' అన్నారు పద్దుల గుమాస్తాగారు.

గున్నమ్మ! గున్నమ్మని శ్రీ జగన్నాథస్వామిగారు బాగా ఎరుగుదురు. పొద్దున్నే శ్రీ జగన్నాథస్వామి గారి నెత్తిని చుట్టుకొంది.

